

# ఉన్నతాధికారుల అదేశాలతో అక్రమ నిర్మాణాలను కూల్చి వేశారు.

## క్రింది స్థాయి అధికారుల అండదండతో తిరిగి నిర్మాణాలను కొనసాగిస్తున్నారు.

**తెలంగాణ వీణ/తార్నాక:**

సికింద్రాబాద్ జోనల్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్ ఆదేశాలతో ఈ నెల 13న లాలాపేటలో అనుమతులు లేని అదనపు అంతస్తుల నిర్మాణాన్ని టౌనింగ్ అధికారులు కూల్చి వేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పై అంతస్తు భవనం స్లాబ్కు అక్కడక్కడా రంధ్రాలు పెట్టారు. వాటని పూర్తిగా తొలగించాలనీ సదరు భవన నిర్మాణ దారులకు హెచ్చరికలు జారీ చేశారు. కొంత గడువు ఇచ్చారు.సీన్ కట్ చేస్తే... అదే టౌన్ ప్లానింగ్ క్రింది స్థాయి అధికారుల అండదండతో ఆ భవన నిర్మాణ దారులు ఏదైతే అనుమతి లేకుండా చేపట్టారో ఆ నిర్మాణాలను యదేచ్ఛంగా కొనసాగిస్తున్నారు. టౌన్లోనింగ్ అధికారులు స్లాబ్కు రంధ్రాలు పెట్టిన చోట తిరిగి యధావిధిగా స్లాబ్ నిర్మాణం పూర్తి చేశారు. మరి ఇంతలోనే అక్రమ నిర్మాణం సక్రమం ఏలా అయ్యిందంటూ ఫిర్యాదు దారులు. స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.అక్రమ నిర్మాణాల కూల్చివేతల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారని, ఆక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు.









# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**తెలంగాణ వీణ న్యూస్, నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 18.**

బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకులో అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.సమావేశం అనంతరం అదనపు కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా పొటెన్షియల్ లింకుడ్ క్రెడిట్ ప్లాన్ 2025-26 సంచికను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, డిఆర్డిఓ విజయలక్ష్మి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రామారావు, ఆర్బిఐ ఎల్బీఓ దేవ్ జిత్ బారువ, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# భారతదేశం ఎంతో అద్భుత పరిజ్ఞానానికి, సాంస్కృతిక వారసత్వానికి నిలయంగా నిలిచింది

## : రాష్ట్ర గవర్నర్ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ..

**తెలంగాణ వీణ/ఓయూ:**

భారతదేశం ఎంతో అద్భుత పరిజ్ఞానానికి, సాంస్కృతిక వారసత్వానికి నిలయంగా నిలిచిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. భగవద్గీత లోని ఒక అధ్యాయాన్ని తెలుపుతూ శ్రీకృష్ణ పరమాత్మ చెప్పినట్లు జ్ఞానం అనేది అంతటా వ్యాపించి ఉందని అన్నారు. తార్నాక లోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ లో డిపార్ట్మెంట్ ఆఫ్ లిటరేచర్స్ ఇన్ ఇంగ్లీష్ ఆధ్వర్యంలో భారతీయ తాత్విక తత్వశాస్త్రం ద్వారా క్రమశిక్షణను తిరిగి ఆవిష్కరించడం అనే మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొని ప్రారంభించారు. గవర్నర్ కి ఈఫ్లూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హరిబండి లక్ష్మి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె నరసింహారావు, సీనియర్ ప్రొఫెసర్ శాంసన్ థామస్, ఇతర ఈసీ మెంబర్లు, అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రపంచంలో భారతదేశం ఒక విజ్ఞానఖనిగా విలసిల్లిందని ఆ పునర్వైభవాన్ని పునరుద్ధరించడానికి అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశానికి వినూత్నమైన గురు శిష్య సంప్రదాయాన్ని నిలబెట్టాలని దాన్ని తరతరాలకు అందించాలని ఆయన తెలిపారు. భారతదేశాన్ని తన పునర్వైభవ సాధనలో ముందుకు తీసుకువెళుతూ విశ్వ గురువుగా విలసిల్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశ ప్రారంభంలో కెనడాకు చెందిన ప్రఖ్యాత ఇండాలజిస్ట్ జఫ్రీ ఆర్మ్స్ట్రాంగ్ కీలకోపన్యాసం చేశారు. భారతదేశం విశిష్ట విజ్ఞానానికి నిలయమైన భూమిగా ఉందని అభివర్ణించారు. భారతదేశ విశ్వజనీన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి మరోసారి తెలియజేయాలన్న అవసరాన్ని ప్రొఫెసర్ జెఫ్రీ ఆంస్ట్రాంగ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ యూనివర్సిటీలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. యూనివర్సిటీ క్యాంపస్ లో పరిపాలన భవనానికి ఎదురుగా ఒక మొక్క కూడా నాటారు. కార్యక్రమంలో కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ ఉపేందర్, విద్యార్థులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.












# బీజేపీ,బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో కి వలసలు

## కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరికలు

**తెలంగాణ వీణ న్యూస్ ఆదిలాబాద్ :**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించాలని ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు.ఆదిలాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయం,ప్రజాసేవా భవన్లో బుధవారం జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పార్టీ సీనియర్ నాయకులు లోక ప్రవీణ్రెడ్డి,బూర్ల శంకరయ్య,సాయబ్ రావు ఆధ్వర్యంలో బీజేపీ నుండి రామా గౌడ్,విఠల్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్,సాగర్ గౌడ్,వేణుగోపాల్, ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు.అలాగే రాహుల్ ఆధ్వర్యంలో మహాలక్ష్మవాడ నుండి బీఆర్ఎస్కు చెందిన చంద్రకాంత్,అడ్వకేట్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో న్యాయవాది జాదవ్ రవి కిరణ్ హస్తం తీర్థం పుచ్చుకున్నారు.వీరందరికీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కష్టపడి పనిచేసినవారికి కాంగ్రెస్లో తప్పకుండా గుర్తింపు ఉంటుందని,స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆవుల వెంకన్న,నాయకులు కొండూరి రవి,మానే శంకర్,ఎం.ఏ. ఖయ్యూమ్,అశోక్,రాహుల్ జమ్డదే,వసంత్,అడ్వకేట్ భావన సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ పై అసత్య ప్రచారాలు చేసేవారి పై కేసులు నమోదు

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**



సిరిసిల్ల జిల్లా కలెక్టర్ వ్యక్తిత్వాన్నికి మచ్చ తెచ్చెలా అసత్య ప్రచారాలు చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పై వివిధ కేసులు ఉన్నట్లుగా సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, తన పై ఎటువంటి కేసులు లేవని, తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సామాజిక మాధ్యమాలు పోస్ట్ చేస్తున్న వారి పై, అసత్యాలను ప్రచారం చేస్తున్న వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటానని, ఇప్పటికే కొంత మంది పై కేసులను నమోదు జరిగిందని కలెక్టర్ తెలిపారు. అసత్య ఆరోపణలు, కట్టుకథల ఆదారంగా మీడియా సామాజిక మాధ్యమాలలో వార్తలను ప్రచారం చేయవద్దని అనవసరంగా కేసులలో ఇరుక్కోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

